
Biblical Foundations For Freedom
Releasing God's Life-changing Truth To A New Generation
ఆయన మిమ్మును గూర్చి చింతించుచున్నాడు గనుక మీ చింత యావత్తు ఆయ
"ఆందోళనలను" అధిగమించుట
సమాధానము వెదుకుట = దేవున్ని కనుగొనుట
మంచితనం
వినయం
నీతి
శిష్యత్వం
క్రమ
విశ్వాసం
హృదయశుద్ధి
Rev. Paul Bucknell U.S.A.

# మంచితనం

## మరియు

# సంతుష్టి

# THE GODLY MAN

When God touches a man's life

దేవుడు

ఒక వ్యక్తిని తాకినప్పుడు అతడు

# దైవ జనుడు

## విషయసూచిక


మంచితనము మరియు సంతుష్టి

దేవుని మంచితనము యొక్క పరిశోధన

మంచి - చెడు

దైవభక్తి మరియు సంతుష్టి

అసంతుష్టి శోధనను పెంచును.

మంచితనము మరియు శ్రమ

మంచి పనులు మరియు రక్షణ

మంచితనమునకు ఒక సందర్భము

మంచితనము  మన జీవితములోనికి పొర్లు చున్నది



రచయిత :

రెవ. పాల్ బక్నెల్ USA

అనువాదకులు :

పాస్టర్ ప్రేమానందం

విజయనగరం

# మంచితనము మరియు సంతుష్టి

**దేవుని సన్నిధిలో సంతుష్టిని కనుగొనుట :**

"సంతుష్టి సహితమైన దైవ భక్తి గొప్ప లాభ సాధనమై యున్నది." 1 తిమోతి 6:6

మంచితనమునకు నిర్వచనము : దేవుడు అనుగ్రహించిన దానిలో సంతుష్టిని లేక సంతృప్తిని కనుగొనుటయే మంచితనము..

"యెహోవా ఉత్తముడని రుచిచూచి తెలుసుకొనుడి. ఆయనను ఆశ్రయించు నరుడు ధన్యుడు" కీర్తన 34:8

మంచితనము గూర్చి చదువుటకుగల ఉద్దేశ్యము :-

1. దేవునిలో ఆనందమును పొందుటకు మనము ఆశకలిగివుండుటకై.
2. దేవుని యొక్క మంచితనములో మనము సరియైన అవగాహన కలిగి అభివృద్ధి చెందుటకై
3. సరియైన మార్గములో నడుచుకొనుటకై మంచితనమును గూర్చి చదువవలెను.



"యెహోవా ఉత్తముడని రుచిచూచి తెలుసుకొనుడి. ఆయనను ఆశ్రయించు నరుడు ధన్యుడు" కీర్తన 34:8

# దేవుని మంచితనము యొక్క పరిశోధన

**ఆదికాండము 1:1-2:3**

"యెహోవా అందరికి ఉపకారి ఆయన కనికరము ఆయన సమస్త కార్యములమీద నున్నది" కీర్తన 11-15:9

సూర్యుని ఎదుట ఒక పువ్వు వికశించునట్లుగా మన యెదుట దేవుని మంచితనము దారాళముగా విప్పబడియున్నది. సృష్టి దేవుని మంచితనమును వివరించు చున్నది. దేవుడు అనుగ్రహించుచున్న సృష్టి నేను ఏమేలు పొందుకోలేదని ఎవడు చెప్పగలడు? సృష్టిలో అందము, విచిత్రము, అలంకరణ క్రమము, రంగు, అనుబంధము, మొదలగునవి అన్నియు దేవుని యొక్క మంచితనమును జ్ఞాపకము చేయుచున్నవి.

ఆదికాండము 1వ అధ్యాయము నుండి 2వ అధ్యాయము వరకు తాను సృష్టించిన సృష్టిని గూర్చి దేవుడు "మంచిది, మంచిది" అని 7 సార్లు చెప్పెను.



## సృష్టిలో దేవుని మంచితనము ( ఆది 1: 1-2:3)

| | | |
|---|---|---|
| మొదటి దినము | ఆది 1:4 | వెలుగు మంచిదైనట్టు దేవుడు చూచెను; దేవుడు వెలుగును చీకటిని వేరు పరచెను. |
| రెండొవ దినము | ఆది 1: 10 | దేవుడు ఆరిన నేలకు భూమి అని పేరు పెట్టెను, జలరాశికి ఆయన సముద్రమని పేరు పెట్టెను. అది మంచిదని దేవుడు చూచెను. |
| మూడొవ దినము | ఆది 1: 12 | భూమి గడ్డిని తమ తమ జాతి ప్రకారము విత్తనములిచ్చు చెట్లను, తమ తమ జాతి ప్రకారము తమలో విత్తనములుగల ఫలవృక్షములను మొలిపింపగా అది మంచిదని దేవుడు చూచెను. |
| నాల్గొవ దినము | ఆది 1: 18 | భూమిమీద వెలుగునిచ్చుటకు పగటిని, రాత్రిని ఏలుటకును వెలుగును చీకటిని వేరు పరచుటకును దేవుడు ఆకాశ విశాలమందు వాటి నుంచెను; అది మంచిదని దేవుడు చూచెను. |
| ఐదవ దినము | ఆది 1 :21 | దేవుడు జలములలో వాటి వాటి జాతి ప్రకారము జలములు సమృద్ధిగా పుట్టించిన మహా మత్స్యములను జీవము కలిగి చలించువాటి నన్నింటిని, దాని దాని జాతి ప్రకారము రెక్కలుగల ప్రతి పక్షిని సృజించెను. అది మంచిదని దేవుడు చూచెను. |
| ఆరవ దినము | ఆది 1: 25 | దేవుడు ఆయా జాతుల ప్రకారము అడవి జంతువులను, ఆయా జాతుల ప్రకారము పశువులను, ఆయా జాతుల ప్రకారము నేలను ప్రాకు ప్రతీ పురుగును చేసెను. అది మంచిదని దేవుడు చూచెను. |
| | ఆది 27:31 | దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను; దేవుని స్వరూపమందు వాని సృజించెను; స్త్రీని గాను పురుషుని గాను వారిని సృజించెను. దేవుడు వారిని ఆశీర్వదించెను; ఎట్లనగా - మీరు ఫలించి అభివృద్ధి పొంది విస్తరించి భూమిని నిండించి దానిని లోపరచుకొనుడి; సముద్రపు చేపలను ఆకాశపక్షులను భూమి మీద ప్రాకు ప్రతీ జీవిని ఏలుడని దేవుడు వారితో చెప్పెను. దేవుడు - ఇదిగో భూమి మీద నున్న విత్తనములిచ్చు ప్రతి చెట్టును విత్తనములిచ్చు వృక్షఫలములుగల ప్రతి వృక్షమును మీకిచ్చి యున్నాను; అవి మీకాహారమగును. భూమి మీద ఉండు జంతువులు అన్నిటికినీ ఆకాశ పక్షులన్నిటికినీ భూమి మీద ప్రాకు సమస్త జీవులకును పచ్చని చెట్లన్నియు ఆహారమగునని పలికెను. ఆ ప్రకారమాయెను. దేవుడు తాను చేసినది యావత్తు చూచినప్పుడు అది చాలమంచిదిగ నుండెను. అస్తమయమును ఉదయమును కలుగగా ఆరవ దినమాయెను. |
| ఏడొవ దినము | ఆది 2 : 3 | కాబట్టి దేవుడు ఆ యేడవ దినమును ఆశీర్వదించి పరిశుద్ధపరచెను; ఏలయనగా దానిలో దేవుడు తాను చేపట్టియు, సృజించినట్టియు తన పని అంతటినుండి విశ్రమించెను. |

## సృష్టి నుండి 7 సూత్రములు వెలువడెను. ( ఆది 1 : 1- 2:4)

1. దేవుడు సృష్టికి ముందున్నవాడు గనుక ఆయన దాని నుండి వేరుగా వుండెను. దేవుడు సృష్టిలో ఒక భాగము కాదుకాని దానిపై అధికారము కలవాడు.
2. దేవుడు కలుగజేసిన దానినుండి ఆయన లక్షణము మరియు ఉద్ధేశ్యము తెలుపబడెను. దేవుడు చెడ్డవాడుకాదు. ఆయన పరిపూర్ణముగా మంచివాడు.
3. ఒక నిజమైన భౌతిక సృష్టి వున్నది. దానిని ఎవరును చేయలేరు.
4. సృష్టి అంతా మంచిది మరియు అది అలంకరింపబడి అందరిని ఆకర్షించుచున్నది. ఆయన సృష్టిపట్ల మనం ఆనందించి దేవునికి వందనములు చెప్పవలెను.
5. సృష్టించబడిన సృష్టి అంతా దేవునిపై ఆధారపడివున్నది.
6. ఫలించి అభివృద్ధి పొందుడని దేవుడు ఆజ్ఞాపించియున్నాడు.
7. దేవుడు మానవుని తన పోలిక చొప్పున సృష్టించెను. గనుక సృష్టి అంతటిలో మానవుడు మహిమగల వాడాయెను. కావున మానవుడు గౌరవింపబడవలెను.

## మన జీవితములో ఎదుర్కొనవలసిన కొన్ని ప్రాముఖ్యమైన ప్రశ్నలు వున్నాయి.

- "ప్రకృతి ఎంతో మంచిదైతే ఎందుకు చాలామంది దానిని తృణీకరిస్తారు?"
- "దేవుని ప్రకృతి ఎంతో మంచిదైతే ఎందుకు దానిలో చాలా కీడు లేదా చెడు వున్నది?"
- "దేవుడు ఎంతో మంచివాడు అయితే సృష్టిలోకి చెడును ఎందుకు అనుమతించెను?"

# మంచి-చెడు

- దేవుడు కేవలము మంచివాటిని సృష్టించెను.
- మంచి - చెడులను చర్చించుకొనుట
- చెడును అర్ధము చేసుకొనుటకై 5 సూత్రములు
- మంచి చెడులను గూర్చి బైబిల్ సూత్రముల యొక్క సారాంశము.

చాలా మంది మంచి - చెడుల విషయమైన అనేక ప్రశ్నలకు గురై దేవుని యొక్క మంచితనమును చూడలేకపోవుచున్నారు. అదే విధముగా అభినందించలేకపోవుచున్నారు. దేవుడు మంచి - చెడులను ఎందుకు చేసాడు అని చాలా మంది ఆశ్చర్య పోతుంటారు.

"చెడు" అను పదము ఆదికాండము మొదటి అధ్యాయములో సూచించబడలేదు. సృష్టి లెక్కలో కేవలము "మంచిది" అను పదము సూచించబడినది. దేవుని మహిమగల సృష్టి ఏ విధమైన చెడును గూర్చి సూచించబడలేదు. బైబిలు గ్రంధము మహిమగల పరిపూర్ణతలో ప్రారంభించబడి దానితోనే పూర్తయ్యెను. భూమ్యాకాశములు పాపము లేకుండా సృష్టించబడెను అని గ్రహించవలెను.

దేవుడు కేవలము మంచి వాటిని సృష్టించెను : ఆయన చెడును సృష్టించలేదు ఎందుచేతననగా దేవుడ సృష్టించిన ప్రతి ఒక్కటి మంచిదే. సృష్టించెను. చెడు ఆయన యొద్ద నుండి రాదు. అది ఆయన స్వభావము నుండి చాలా దూరముగా వుండును. దేవుని ఆత్మ దురాత్మలను నశింపచేయును. సాతాను "దుష్టుడు" అని పిలువబడుచున్నాడు (మత్తయి 13:19) 1 యోహాను 5:19 ఈ క్రింది విధముగా చెప్పుచున్నది.

"మనము దేవుని సంబంధుల మనియు లోకమంతయు దుష్టుని యందున్నదనియు ఎరుగుదుము.


### చెడును అర్ధము చేసుకొనుటకై ఐదు సూత్రములు :

1. దేవుడు చెడును పరిశీలించుట : ఇది కేవలము సృష్టిలో మాత్రమే గాక యోబు శ్రమలలోను, యోసేపు జీవితములోను, అదే విధముగా యేసు క్రీస్తు సిలువ వేయబడినప్పుడు కూడా చెడును గూర్చి తెలుసుకొనగలము.

   దేవుడైన యెహోవా చూపునకు రమ్యమైనదియు ఆహారమునకు మంచిదియునైన ప్రతి వృక్షమును ఆ తోటమధ్యను జీవవృక్షమును, మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్షమును నేల నుండి మొలిపించెను. (ఆది 2:9).

   మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలములను తినకూడదు; నీవు వాటి తినుదినమున నిశ్చయముగా చచ్చెదవని నరుని కాజ్ఞాపించెను. ( ఆది 2:17).

   ఇక్కడ లోకములోనికి చెడు ప్రవేశించునట్లు దేవుడు సృష్టించిన చెట్టును మనము చూడవచ్చును. అయితే ఆ చెడు ఎక్కడ నుండి వచ్చినదో మనకు తెలియదు. అయితే మంచి-చెడు లను తెలియపరిచె చెట్టు యొక్క ఫలములను తినవద్దని దేవుడు ఆదామునకు, హవ్వకు ఆజ్ఞా యిచ్చెను. కాని వారు ఆయన మాటకు అవిధేయత చూపిరి.



2. **మంచి ఎల్లప్పుడు చెడును (కీడును) జయించును.**
యేసు క్రీస్తు పాపము లేని వాడైయుండి నరహంతకుల చేతలలో ఆయన చనిపోయి కీడును జయించెను. దేవుని ప్రేమించువారికి, అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడినవారికి, మేలుకలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవని యెరుగుదుము ( రోమా 8 : 28).

3. **చెడు దేవునికి సమానమైన శక్తి కాదు :**
ప్రాచీన పర్షియా మతమైన "జరాస్త్రనిజమ్" రెండు సమాన దేవుళ్ల వున్నట్లుగా చెప్పుచున్నది. 1. వెలుగు 2. చీకటి. అవి రెండు నిత్యమైనవిగా యోచించబడెను. అయితే మనం గ్రహించవలసినదేమనగా ఒకే దేవుడు అన్నింటిని సృష్టించెను. చెడు ఈ సృష్టిలో నుండి వచ్చెను గాని సృష్టికర్తలో వుండలేదు. దేవుడు చెడును పరిశీలిస్తు వున్నాడు. మంచి ఎల్లప్పుడు చెడును జయించును. చెడు దేవునికి సమానమైన శక్తికాదు. సృష్టిలో చెడు సమానము చేయబడదు. చెడుకు దేవుడు బాధ్యుడు కాడు.

4. **సృష్టిలో చెడు సమానము చేయబడదు :**
సృష్టిలో చెడు సమానము చేయబడదు. ఎందుచేతననగా దేవుడు సృష్టిని కలుగజేసినప్పుడు సమస్తమును మంచిగా సృష్టించెను. చెడు లేక కీడు సృష్టిలో ఒక భాగము కాదు. అయితే దేవుడు కలుగజేసిన దానిని తప్పుగా మరల్చుకొనిరి.

5. **చెడుకు దేవుడు బాధ్యుడు కాడు :**
దేవుడు చెడును సృష్టించలేదు. దేవుడు మంచి-చెడులను తెలియజేయు చెట్టును కలుగజేసెనుగాని చెడు కాదు. "చెడు", సర్పము రూపములో ఏదేను తోటలోనికి ప్రవేశించెను. సర్పము ద్వారా వచ్చిన చెడు దేవుడు చెప్పిన దానిని చేయకుండా వేరొకటి చేయునట్లు మరల్చుచున్నది. రోమా 5వ అధ్యాయములో మానవుని యొక్క చెడు నుండు అవిధేయత వచ్చునది అని తెలిజేయుచున్నది. యెషయా 5:20లో ఈ క్రింది విధముగా చెప్పుచున్నది.

"కీడు మేలనియు మేలు కీడనియు చెప్పుకొని చీకటి వెలుగనియు వెలుగు చీకటనియు ఎంచుకొను వారికి శ్రమ. చేదు తీపి అనియు తీపి చేదనియు ఎంచుకొనువారికి శ్రమ." ( యెషయా 5 : 20).

**ఆది కాండము 1-2 అధ్యాయములలో కొన్ని బైబిలు సూత్రములను సంక్షిప్తపరిచెదము.**

- దేవుడు మంచితనము ఉద్దేశ్యపూర్వకముగా లోకములోనికి తెచ్చెను. దేవుడు మంచితనమునందు ఆనందించువాడై యున్నాడు.
- దేవుని మంచితనమును పాడుచేయునట్లు సృష్టిలోనికి చెడు ప్రవేశించి మానవుని శోధించెను.
- మంచి - చెడులను చేయుటకు దేవుడు మానవునికి స్వేచ్ఛను యిచ్చెను.
- దేవుడు మానవుని సృష్టించిన తరువాత కేవలము ఒక చెట్టు ఫలములు తినవద్దని ఆజ్ఞ ఇచ్చెను.
- దేవుడు చెప్పిన దాని సందేహించుటకు మానవునికి ఏ విధమైన కారణము లేదు.
- దుష్టుడు సర్పము ద్వారా మానవుని యొక్క విధేయతను వెదికి మానవుని లోబరచుకొనెను.

# అసంతుష్టి శోధనను పెంచును

### కీర్తన 73 : 25-28

మన కన్నులకు కనబడే ప్రతీది మనలను ఆకర్షించి మనము శరీరమునకు లోనైనట్ల చేయును. మనచుట్టువున్న వాటిని తాకగలము, వినగలము, చూడగలము మరియు రుచి చూడగలము. అవి మనకు చాలా సమీపముగా వుంటాయి. గనుక మన శరీరము వాటికే స్పందిస్తుంది.

కొన్ని వేల సంవత్సరముల క్రితము ఒక మనుష్యుని ద్వారా పాపము లోకములోనికి ప్రవేశించెను. ఒక స్త్రీ తన కన్నులతో చూసిన పండ్లను తిని దేవుని ఆజ్ఞకు అవిధేయత చూపెను. ఆమె చేసిన పాపము ఇప్పటికి మనలను పీడించుచున్నది. అందుచేతనే మనము అనేక శోధనలకు లోనవుచున్నాము. ఈ శోధనలను జయించుటకు మన మనస్సులో దేవుని వాక్యమును నింపుకొనవలెను. దేవుని ప్రేమతో మన హృదయము నింపబడివుండాలి. మన జీవితంలో సుఖమును కోరుకుంటే అది మనలను పరిపాలించును.

ఆకాశమందు నీవు తప్ప నాకెవరున్నారు? నీవు నాకుండగా లోకములోనిది ఏదియు నాకక్కర లేదు. నాశరీరము నా హృదయము క్షీణించిపోయినను దేవుడు నిత్యము నా హృదయమునకు ఆశ్రయ దుర్గమును స్వాస్థ్యముపై యున్నాడు. నిన్ను విసర్జించువారు నశించెదరు నిన్ను విడిచి వ్యభిచరించువారినందరిని నీవు సంహరించెదవు. నాకైతే దేవుని పొందు ధన్యకరము. నీ సర్వకార్యములను నేను తెలియజేయునట్లు నేను ప్రభువైన యెహోవాను శరణుజొచ్చియున్నాను.

(కీర్తన 73 : 25-28).


1. దైవ జనుడు పరలోక మనస్సుగలవాడు : భూసంబంధమైనవి ఆయనను ఆకర్షించవు.
2. దైవజనుడు దేవునిని తప్ప మరి దేనిని ఆశించడు : ఇది ఆయనను శోధించుటకు కొంచెము బలవంతము చేయును.
3. దైవజనుడు తన తప్పును అంగీకరించును : వినయము అతనిని దేవుని దగ్గరకు చేర్చును.
4. దైవజనుడు తన బలమును యెహోవాయందు పొందుకొనును: ఇది అతనికి దేవునిలో పరిపూర్ణమైన నమ్మకమును ఇచ్చును.
5. దైవజనుడు యెహోవాయందు స్వాస్థ్యమును పొందును : అతడు లోకములోవున్నది అంతా అనుభవించెను. కావున అతడు దేవునియందు సంతుష్టినొందును.
6. దైవజనుడు భక్తిహీనుని యొక్క నాశనంతమును స్పష్టముగా చూచును: భక్తిహీనునితో ఇతడు బాధపడనవసరములేదు.
7. దైవజనుడు దేవునియొక్క మంచి ధన్యతలను పొందును : ఇతరుల ఇచ్చునట్లుగా దేవుడు మనకు చెడ్డ వాటినివ్వడు.
8. దైవజనుడు దేవునిని ఆశ్రయదుర్గముగా చేసుకొనును: ఇతడు దేవుని ఆత్మవలన కంచె వేయబడెను గనుక ఇతని సమీపమునకు అపవాది సమీపించడు.
9. దైవజనుడు దేవుని యొక్క మంచితనమును ప్రకటించును.




దేవుడు ఎంత మంచివాడో అతడు ఎల్లప్పుడు జ్ఞాపకము చేసుకొనును.

కీర్తనకారుడు - సెక్సు, ధనము, అధికారము మొదలగువాటిని విసర్జించి దేవునికి సమీపముగా వున్నట్లుగా మనము చూచుచున్నాము. శోధనలు ఎల్లప్పుడు వచ్చును. అయితే అవి అన్నియు జయించుటకు దేవునివైపు చూచి ఆయనకు తగినట్లుగా నడుచుకొనవలెను.

# "మంచి తనము మరియు శ్రమ





చెడును దేవుడు సృష్టించినాడని మనము నమ్మకపోవచ్చు కాని ప్రజలు శ్రమ నొందుటకు దేవుడు ఎందుకు అనుమతించెనని ఆశ్చర్యపడుతుంటాము. అయితే అపోస్తులుడైన పౌలు
రోమా 5: 3-5 లో అంతే కాదు, శ్రమ ఓర్పును, ఓర్పు పరీక్షను, పరీక్ష నిరీక్షణను కలుగజేయునని యెరిగి శ్రమలయందును అతిశయపడుదుము. ఎందుకనగా ఈ నిరీక్షణ మనలను సిగ్గుపరచదు. మనకు అనుగ్రహింపబడిన పరిశుద్ధాత్మద్వారా దేవుని, ప్రేమ మన హృదయములలో కుమ్మరింపబడియున్నది.

శ్రమ నుండి ఓర్పు, ఓర్పు నుండి పరీక్ష, పరీక్ష నుండి నిరీక్షణ వచ్చును. వేరొక విధముగా చెప్పాలంటే శ్రమ వలన దేవుడు మంచిని కలుగజేయుచున్నాడు. పౌలు పొందిన శ్రమలను గూర్చి 2 కొరింథి 11:23-28 లో ఈ క్రింది విధముగా వివరించెను. వెఱ్ఱివానివలె మాటలాడుచున్నాను, నేనును మరి యెక్కువగా క్రీస్తు పరిచారకుడను. మరి విశేషముగా ప్రయాసపడితిని, మరియు అనేక పర్యాయములు చెరసాలలో ఉంటిని; అపరిమితముగా దెబ్బలు తింటిని, అనేక మారులు ప్రాణాపాయములలో ఉంటిని యూదులచేత అయిదుమారులు ఒకటి, తక్కువ నలుబది దెబ్బలు తింటిని. ముమ్మారు బెత్తములతో కొట్టబడితిని, ఒకసారి రాళ్లతో కొట్టబడితిని; ముమ్మారు ఓడ పగిలి శ్రమపడితిని; ఒక రాత్రింబగళ్లు సముద్రములో గడిపితిని. అనేక పర్యాయములు ప్రయాణములలోను నదులవలననైన ఆపదలలోను, పట్టణములో ఆపదలోను, దొంగలవలననైన ఆపదలలోను, నా స్వజనులవలననైన ఆపదలలోను, అన్యజనుల వలననైన ఆపదలలోను, పట్టణములో ఆపదలలోను, అరణ్యములో ఆపదలలోను, సముద్రములో ఆపదలలోను కపట సహోదరులవలన ఆపదలలోను ఉంటిని. ప్రయాసతోను, కష్టముతోను, తరచుగా జాగరణములతోను, ఆకలిదప్పులతోను, తరుచుగా ఉపవాసములతోను, చలితోను, దిగంబరత్వముతోను ఉంటిని. ఇంకను చెప్పవలసినవి అనేకములున్నవి. ఇవియును గాక సంఘము లన్నిటిగూర్చిన చింతయు కలదు. ఈ భారము దిన దినమును నాకు కలుగుచున్నది.

దేవుని మంచితనమును సందేహించక దేవుని ఆత్మ పౌలును బలపరిచెను. పౌలు తన పరిచర్యలో అనేక శ్రమలు కష్టములు అనుభవించెను. పౌలు శ్రమలను అనుభవించుటలో తన యొక్క ప్రత్యేకమైన సామర్థ్యమును గూర్చి ఫిలిప్పీ 4: 11-13లో ఈ క్రింది విధముగా వివరించెను.

> నాకు కొదువ కలిగినందున నేనీలాగు చెప్పుటలేదు; నే నేస్థితిలో ఉన్నను ఆ స్థితిలో సంతృప్తి కలిగియుండ నేర్చుకొని యున్నాను. దీనస్థితిలో సంతృప్తి కలిగియుండ నేర్చుకొని యున్నాను. దీన స్థితిలో ఉండ నెరుగుదును, సంపన్న స్థితిలో ఉండ నెరుగుదును; ప్రతి విషయములోను అన్ని కార్యములలోను కడుపు నిండియుండుటకును ఆకలిగొనియుండుటకును, సమృద్ధికలిగియుండుటకును లేమిలో ఉండుటకును నేర్చుకొనియున్నాను. నన్ను బలపరచువానియందే నేను సమస్తమును చేయగలను.




ఫిలిప్పీ 4:13 లో పౌలు నన్ను బలపరచు వానియందు నేను సమస్తమును చేయగలనని చెప్పుచున్నాడు.

దేవుడు పెట్టు ప్రతి శ్రమను ఎదుర్కొనుటకు పౌలు సమర్థుడు. పౌలు ఎటువంటి శ్రమను ఎదుర్కొనినను అది దేవుని నుండి వచ్చినది అని ధృడపరచుకొనెను. మంచిగాని, చెడుగాని దేవునికి తెలియకుండ పౌలు జీవితములోనికి ప్రవేశించలేదు. కాబట్టి దేనికిని పౌలు భయపడలేదు. ఇటువంటి దృఢమైన నమ్మకము గొప్ప సంతుష్టిని కలుగజేస్తుంది. ఎటువంటి పరిస్థితిలోను దేవుడిచ్చిన ప్రతి వాటిపై సంతృప్తి చెందినవాడు. పౌలు తన పరలోక తండ్రిపై నమ్మకము కలిగినవాడు అదే విధముగా దేవుడు తన పరిచర్యపట్ల ఎటువంటి ప్రణాళిక కలిగివున్నాడో ఎరిగినవాడు.

# మంచి పనులు మరియు రక్షణ

**మంచిచేయుట ధర్మము :** పరిసయ్యులు విశ్రాంతి దినమును పాటించుటలో చాలా నిష్ఠకలిగినవారు. అయితే వారు యేసు క్రీస్తు విశ్రాంతి దినమున కొన్ని అద్భుతాలు ఆశ్చర్య కార్యక్రమములు చేయుట వలన వారు ప్రభుని విమర్శించడము మొదలుపెట్టిరి. అయితే మంచి పనులు చేయకుండ కేవలము విశ్రాంతి దినమునే పాటించుట యేసు వారిని గ్రుడ్డివారిగా సూచించెను. పరిసయ్యులు కేవలము ధర్మశాస్త్రమును కాపాడుకొనువారైరి.

ఆయన అక్కడనుండి వెళ్లి వారి సమాజమందిరములో ప్రవేశించినపుడు, ఇదిగో ఊచచెయ్యి గలవాడొకడు కనబడెను. వారాయనమీద నేరము మోపవలెనని విశ్రాంతిదినమున స్వస్థపరచుట న్యాయమా? అని ఆయనను అడిగిరి. అందుకాయన - మీలో ఏ మనుష్యునికైనను నొక గొఱ్ఱెయుండి అది విశ్రాంతిదినమున గుంటలో పడినయెడల దాని పట్టుకొని పైకి తీయడా? గొఱ్ఱెకంటే మనుష్యుడెంత శ్రేష్ఠుడు; కాబట్టి విశ్రాంతి దినమున మేలు చేయుట ధర్మమే అని చెప్పి ఆ మనుష్యునితో - నీ చెయ్యి చాపుమనెను. వాడు చెయ్యి చాపగా రెండవదానివలె అది బాగుపడెను. అంతట పరిసయ్యులు వెలుపలికి పోయి, ఆయనను ఏలాగు సంహరింతుమా అని ఆయనకు విరోధముగా ఆలోచన చేసిరి. (మత్త 12 : 9-14)

అమెరికాలో ఇటువంటి పద్ధతిలో వున్న ఒక చర్చి(సంఘము) వున్నది. దానిలో విశ్వాసము మూలముగా రక్షణను కాపాడుకొనవలెను అని చెప్ప వారు చాలామంది వున్నారు. వారు తమబోధే సత్యమని ఇతరుల బోధలు, సిద్ధాంతములు తప్పు అని చెప్తుంటారు.

**విశ్వాసమును కోల్పోవువారు :** విశ్వాసమును కోల్పోవువారు విశ్వాసము వలన రక్షణ కలుగును అను బోధను ప్రేమిస్తారు. ఒకసారి రక్షించబడినవారు శాశ్వతముగా రక్షింపబడును. వారు తమ ఇష్టమొచ్చినట్లుగా జీవించవచ్చు. వారి రక్షణ ఇంకను రక్షింపబడును అని వారు బోధిస్తువుంటారు. వారు ఇంక ఏమంటారంటే "ఒక వ్యక్తి రహస్యముగాగాని, బహిరంగముగా గాని పాపము చేసిన యెడల తన రక్షణపై ఆ పాపపు ప్రభావము పడదు" అని అంటారు. విశ్వాసమే రక్షణ తెచ్చును అను వారిని స్థిరపరస్తుంటారు. అయితే యేసు వారికి చెప్పేదేమనగా మంచి చేయుట ధర్మము. మనము మంచి పనులు చేయునట్లు విశ్వాస రక్షణ మనకు ఇవ్వబడినది అని చెప్పెను. మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు; ఇది మీ వలన కలిగినదికాదు గనుక ఎవడును అతిశయపడ వీలులేదు. మరియు వాటియందు మనము నడుచుకొనవలెనని దేవుడు ముందుగా సిద్ధపరచిన సత్ క్రియలు చేయుటకై, మనము క్రీస్తు యేసునందు సృష్టింపబడినవారమై ఆయన చేసిన పనియైయున్నాము ( ఎఫెసీ 2:8-10).

**విశ్వాసమును మార్చువారు :-** విశ్వాసమును మార్చువారు సరియైన సిద్ధాంతములను ఎరుగరు. అయితే వారి గర్వము వారిని క్రిందకు నెట్టివేయును. వారు కేవలము ఆశీర్వాదము కలిగినవారు. వారు రక్షింపబడ్డారు అను సంగతి వారికి తెలుసు అయితే అది కేవలము కోల్పోయిన "విశ్వాసము" వారి నమ్మి, విశ్వాసము వారియొద్ద నుండి వచ్చినది, కాని దేవుని యొద్దనుండి వచ్చినది కాదు. కడసారి కాలమందు బయలుపరచబడుటకు సిద్ధముగానున్న రక్షణ మీకు కలుగునట్లు, విశ్వాసముద్వారా దేవుని శక్తచేత కాపాడబడు మీ కొరకు, ఆస్వాస్థము పరలోకమందు భద్రపరచబడియున్నది. (పేతురు 1:5)

**విశ్వాసమును చంపువారు :-** విశ్వాసమును చంపువారు బైబిలు సిద్ధాంతములను మరియు విశ్వాసమును కాపాడుకొనవలెనని బోధించుచున్నారు. వారు సమర్థన అభినందించదగినది కాని వారు సత్యమును కాపాడుకొనుటలో పొరబడుచున్నారు అను సంగతి గ్రహించవలెను. విశ్వాసమనునది ఏదొకటి మంచి కార్యము చేయవలెనని యాకోబు తన పత్రికలో చెప్పుచున్నాడు. విశ్వాసము అతని క్రియలతోకూడి కార్యసిద్ధి కలుగజేసెననియు, క్రియలమూలముగా అతని విశ్వాసము పరిపూర్ణమైనదనియు గ్రహించుచున్నావు గదా? (యాకోబు 2: 22)




**విశ్వాసమును వర్ధింపజేయువారు :** విశ్వాసమును వర్ధింపజేయువారు సిద్ధాంతములను, సంప్రదాయములను లెక్కచేయరు. వారు సరియైన సంఘములో సరియైన విశ్వాసము కలిగివుంటారు. నేను క్రీస్తుతో కూడా సిలువ వేయబడియున్నాను; ఇకను జీవించువాడను నేను కాను, క్రీస్తే నాయందు జీవించుచున్నాడు. నే నిప్పుడు శరీరమందు జీవించుచున్న జీవితము నన్ను ప్రేమించి, నా కొరకు తన్ను తాను అప్పగించుకొనిన దేవుని కుమారుని యందలి విశ్వాసమువలన జీవించుచున్నాను ( గలతీ 2: 20)

**సత్యమును చేపట్టుట :** యేసు క్రీస్తు ఏ రీతిగా దేవుని యొక్క సత్యమును చేపట్టాడో అదే విధముగా మన మందరము దేవుని సత్యమును చేపట్టి గర్వములో పడకుండ జాగ్రత్తగా చూచుకొనవలెను. పరిసయ్యులు యేసును విశ్రాంతి దినమున రోగిని స్వస్థపరచినందుకు ప్రశ్నించిరి. అప్పుడు యేసు ఈ విధముగా సమాధానమిచ్చెను. గొఱ్ఱె కంటే మనుష్యుడెంతో శ్రేష్ఠుడు; కాబట్టి విశ్రాంతి దినమున మేలు చేయుట ధర్మమే ( మత్తయి 12 : 12)

# మంచితనమునకు ఒక సందర్భము

మంచి అను పదము బైబిలు అంతటిలో ఇమడబడియున్నది. ఆదికాండము 1వ అధ్యాయములో 'మంచి' అను పదము 7 సార్లు ఉపయోగించబడును. లేఖనములలో 'మంచి' అను పదము 622 సార్లు వున్నది. పాత నింబంధనలో 411 సార్లు, క్రొత్త నిబంధనలలో 211 సార్లు వున్నది. హెబ్రీ బాషలో 'టోబ్' అను పదము 'మంచి' అను పదమునకు పాత నిబంధనలో వాడబడెను. ఇతర అనువాదములలో కె.జె.విలో మంచి 361, శ్రేష్టము 72, బాగుంది 20, మంచితనము 16, దైవభక్తి 9, చక్కనిది 8, స్వచ్ఛమైనది 7, మధురమైనది 7, అభివృద్ధి 6, ప్రసస్తమైనది 4, బాగున్నది 3, ఐశ్వర్యము 3, అందమైనది 2, సంతోషము 2 సార్లు వాడబడెను. క్రొత్త నిబంధనలో "మంచి" కొరకు మూడు పదములు వాడబడెను .

1. 'కాలోన్ ' - ఇది సాదారణముగా వాడుకలోవున్నది.

2. 'అగతోష్- అనగా మంచిది. ఈ పదమును అపోస్తులుడైన పౌలు తన పత్రికలో ఉపయోగించెను. గలతీయులు, ఎఫెస్సీయులు పత్రికలో "మంచి" ఐదుసార్లు వాడబడినది. రోమా పత్రికలో 24 సార్లు, 1, 2 కొరింథిలో 12 సార్లు వాడబడినది.

3. 'నాస్టిజమ్' -అనగా జ్ఞానము. దీనిని గూర్చి పౌలు 1 తిమోతి 6 : 20 లో ఈ క్రింది విధముగా వ్రాసెను ఓ తిమోతీ, నీకు అప్పగింపబడినదానిని కాపాడి, అతి విచిత్రమైన వట్టి మాటలకును, జ్ఞానమని అబద్ధముగా చెప్పబడిన విపరీత వాదములకును దూరముగా ఉండును.

**సారాంశము : పౌలు మూడు పాఠములు నేర్పెను.**

1. **ధర్మశాస్త్రము మంచిది :** 1 తిమోతి 1:8 ధర్మ శాస్త్రము మంచిదే కాని చెడ్డది కాదు. ఇది దేవుని ప్రజలను వివాహము, తినడము మొదలగు లోకసంబంధమైన వాటియందు సంతోషించునట్లు ప్రోత్సాహించెను.

   అయినను శ్రీమంతుడగు దేవుడు నాకు అప్పగించిన ఆయన మహిమగల సువార్త ప్రకారము, ధర్మశాస్త్రము ధర్మవిరోధులకును అవిధేయులకును భక్తి హీనులకును పాపిష్ఠులకును మాతృహంతకులకును నర హంతకులకును వ్యభిచారులకును పురుష సంయోగులకును, మనుష్యచోరులకును అబద్ధికులకును అప్రమాణికులకును, హితబోధకు విరోధియైనవాడు మరి ఎవడైనను ఉండిన యెడల, అట్టివానికిని నియమింపబడెనుగాని, నీతిమంతునికి నియమింపబడలేదని యెవడైనను ఎరిగి ధర్మానుకూలముగా దాని ఉపయోగించినయెడల ధర్మశాస్త్రము మేలైనదని మన మెరుగుదుము. ( 1 తిమోతి 1: 8)

2. **దేవుని వలన సృష్టించబడినదంతయు మంచిది (1 తిమోతి 4:4):-** దేవుని సృష్టి మంచిదని కావున దానిని ఉపయోగించికొని ఆనందించవచ్చును. దేవుడు నియమించిన ప్రతి విషయములోను అనగా తిండి, సెక్సులోకూడా పరిశుద్ధత, ఆత్మీయత వుండాలని దేవుడు కోరుచున్నాడు. దేవుడు సృజించిన ప్రతి వస్తువును మంచిది కృతజ్ఞతాస్తుతలు చెల్లించి పుచ్చుకొనిన యెడల ఏదియు నిషేధింపతగినది కాదు;ఏలయనగా అది దేవుని వాక్యము వలనను ప్రార్థనలను పవిత్రపరచ బడుచున్నది.(1తిమోతి 4 : 4-5).

3. **మంచి దానితో సంతుష్టినొందు :** 1 తిమోతి 6వ అధ్యాయము. : 6 వ అద్యాయము మనలను శాంతి మరియు సంతుష్టికి పిలుచుచున్నది. దేవుని మార్గము సమాధానమైనది. మనము ఇతరులతో ఎటువంటి విషయములను వాదించనవసరము లేదు. మనము నమ్మిన దానియందు ఆనందించి జీవించవలెను. సంతుష్టి సహితమైన దైవభక్తి గొప్ప లాభసాధనమై యున్నది. ( 1 తిమోతి 6:6)

1 , 2 తిమోతి మరియు తీతు పత్రికలలో వున్న మంచితనమును గూర్చిన రిఫెరెన్సులు

1 తిమోతి 1: 5, 1: 8, 18, 19 ; 2: 3, 10 ; 3 : 7, 12, 4 : 4, 6 ; 5 : 10, 25; 6 : 12, 13, 18, 19 ;

2 తిమోతి 2 : 3, 21, 3 : 3, 17, 4 : 7

తీతు 1 : 8 , 16 ; 2 : 3, 7,10, 14 ; 3 :1, 8, 14